నమస్తే తెలంగాణ

# నిపుణ

Guide to Excellence

nipuna

Every Wednesday Free Suppliment

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

29 మే 2024

పేజీలు 8







ఎయిర్‌ఫోర్స్... త్రివిధ దళాల్లో ఒకటి. వాయుసేనలో ఆకాశమంత అవకాశాలు. ఏటా పలు ఉద్యోగాలకు వాయుసేన నోటిఫికేషన్లను విడుదల చేస్తుంది. ప్రస్తుతం పలు బ్రాంచీల్లో కమిషన్డ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (క్యాట్)- 02/2024 నోటిఫికేషన్‌ను ఎయిర్‌ఫోర్స్ విడుదల చేసిన నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా ...



# ఆకాశమంత అవకాశాలు!

## ఏఎఫ్ క్యాట్

- ఎయిర్‌ఫోర్స్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్. ఏటా ఈ టెస్ట్ ద్వారా కమిషన్డ్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేస్తారు. ఫ్లయింగ్, గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్, నాన్ టెక్నికల్) విభాగాల్లో ఖాళీలు ఉన్నాయి. పర్మనెంట్, షార్ట్ సర్వీస్ కమిషన్ ప్రాతిపదికన ఈ పోస్టులను భర్తీ చేస్తారు.
- మొత్తం ఖాళీలు–304

## బ్రాంచీలవారీగా ఖాళీలు

- **ఏఎఫ్‌క్యాట్ ఎంట్రీ బ్రాంచీ:** ఫ్లయింగ్
- **ఖాళీలు:** షార్ట్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్‌సీ)–29 (వీటిలో పురుషులు–18, మహిళలకు–11)
- **బ్రాంచీ:** గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్)
- **ఖాళీలు:** ఏఈ (ఎల్)–111 (వీటిలో పురుషుల–88, మహిళలకు 23), ఏఈ (ఎం)–36 (పురుషులు), ఏఈ (ఎం)–9 (మహిళలు)
- **బ్రాంచీ:** గ్రౌండ్ డ్యూటీ (నాన్ టెక్నికల్)
- **ఖాళీలు:** పురుషులకు– వెపన్ సిస్టమ్–14, అడ్మిన్–43, లాజిస్టిక్స్–13, అకౌంట్స్–10, ఎడ్యుకేషన్–7, మెటీయోరాలజీ–8.
- మహిళలకు– వెపన్ సిస్టమ్–3, అడ్మిన్–11,లాజిస్టిక్స్–4, అకౌంట్స్–2, ఎడ్యుకేషన్–2, మెటీయోరాలజీ–2 ఖాళీలు ఉన్నాయి.
- ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ
- **బ్రాంచీ:** ఫ్లయింగ్
- **ఖాళీలు:** సీడీఎస్ఈ ఖాళీల్లో 10 శాతం పీసీ కింద, ఏఎఫ్ క్యాట్‌లో 10 శాతం ఖాళీలను ఎస్ఎస్‌సీ కింద భర్తీ చేస్తారు.

## ఎవరు అర్హులు?

- ఫ్లయింగ్ బ్రాంచీ పోస్టులకు కనీసం 50 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత లేదా బీఈ/బీటెక్ ఉత్తీర్ణులు. అయితే ఇంటర్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్ తప్పనిసరిగా చదివి ఉండాలి. ఫైనల్ ఇయర్ డిగ్రీ చదువుతున్న వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- గ్రౌండ్ డ్యూటీ టెక్నికల్ పోస్టులకు కనీసం 50 శాతం మార్కులతో బీఈ/బీటెక్ ఉత్తీర్ణత. నిర్దేశిత శారీరక ప్రమాణాలు ఉండాలి.
- గ్రౌండ్ డ్యూటీ నాన్ టెక్నికల్ పోస్టులకు ఇంటర్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో విడివిడిగా 50 శాతం మార్కులతో ఉత్తీర్ణతతో పాటు ఏదైనా డిగ్రీలో కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత లేదా బీఈ/బీటెక్‌లో కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత.
- ఫ్లయింగ్ బ్రాంచీకి 2025, జూలై 1 నాటికి 20–24 ఏండ్ల మధ్య, గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్, నాన్ టెక్నికల్) బ్రాంచీకి 20–26 ఏండ్ల మధ్య ఉండాలి.
- నిర్దేశించిన శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి. అవివాహిత పురుష/మహిళా అభ్యర్థులు అయి ఉండాలి.
- ఏఎఫ్ క్యాట్ పరీక్ష 300 మార్కులకు నిర్వహిస్తారు. పరీక్ష కాలవ్యవధి రెండు గంటలు. ప్రశ్నల సంఖ్య– 100. దీనిలో జనరల్ అవేర్‌నెస్, వెర్బల్ ఎబిలిటీ ఇన్ ఇంగ్లిష్, న్యూమరికల్ ఎబిలిటీ, రీజనింగ్, మిలిటరీ ఆప్టిట్యూడ్ టెస్ట్ నుంచి ప్రశ్నలు ఇస్తారు.

## శిక్షణ

- 2025 జూలై నుంచి హైదరాబాద్‌లోని దుండిగల్‌లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ ప్రారంభమవుతుంది. గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్ బ్రాంచీ)కి 62 వారాలు, నాన్ టెక్నికల్ బ్రాంచీకి 52 వారాల శిక్షణ ఇస్తారు.
- **పే అలవెన్స్‌లు:** ఫ్లయింగ్ ఆఫీసర్– లెవల్ 10 కింద నెలకు రూ.56,100–177500/– ఇతర అలవెన్సులు ఇస్తారు.

## ముఖ్యతేదీలు

JUNE 28

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 28
- **వెబ్‌సైట్:** https://afcat.cdac.in/AFCAT